RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 ఆదివారం 18 ఆగస్టు 2024 | Digital Edition

# తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాలోచనలు



**మన సాక్షి గొంతుక డెస్క్**



హైదరాబాద్ లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీ(ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్స్ హబ్ లో దీన్ని ఏర్పాటు చేస్తారు. దాదాపు 12 వివిధ క్రీడల అకాడమీలను ఇందులో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటిలో అంతర్జాతీయ స్థాయి అధునాతన మౌలిక సదుపాయాలు ఉంటాయి. ఈ స్పోర్ట్స్ హబ్ లో స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ కూడా అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తారు. కొత్త గా స్థాపించిన స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీకి "యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ" అనే పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనువైన స్థలంగా ప్రస్తుతం హకీంపేటలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ లేదా గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పరిశీలిస్తున్నారు. సదరు క్యాంపస్ ను ఒలింపిక్స్ స్థాయి అంతర్జాతీయ ప్రమాణాలుండేలా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల దక్షిణ కొరియా పర్యటనలో కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీనిని సందర్శించారు. ఇది ప్రపంచంలోనే పేరొందిన స్పోర్ట్స్ యూనివర్సిటీ గా ప్రత్యేకత చాటుకుంది. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా మొత్తం 32 పతకాలు గెలుచుకోగా, అందులో 16 పతకాలు కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన అథ్లెట్లు సాధించినవే కావడం గమనార్హం. ఈ యూనివర్సిటీలో శిక్షణ పొంది, పారిస్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ విభాగంలో మూడు బంగారు పతకాలు సాధించిన అథ్లెట్ లిమ్ సి-హైయోన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పర్యటన లో కలిసి అభినందించారు. భవిష్యత్ ఒలింపిక్ ఛాంపియన్లకు శిక్షణ ఇచ్చేలా తెలంగాణ యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీకి సాంకేతిక భాగస్వాములుగా కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ సేవలు వాడుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# ఆళ్ల నాని వైఎస్ జగన్ కు బిగ్ షాక్

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఆళ్ల నాని వైఎస్ జగన్ కు బిగ్ షాక్ ఇచ్చారు. వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసేశారు. గతంలో పార్టీ పదవులకు మాత్రమే రాజీనామా చేసిన ఆళ్ల నాని.. ఇప్పుడు ఏకంగా పార్టీకే రిజైన్ చేశారు.మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని వైఎస్ జగన్కు బిగ్ షాక్ ఇచ్చారు. వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసేశారు. గతంలో పార్టీ పదవులకు మాత్రమే రాజీనామా చేసిన ఆళ్ల నాని.. ఇప్పుడు ఏకంగా పార్టీకే రిజైన్ చేశారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీకి రాజీనామా చేసినట్లు ఆళ్ల నాని ప్రకటించారు.ఇదే విషయమైన మీడియాతో మాట్లాడారు ఆళ్ల నాని.. గతంలో పార్టీ పదవులకు, ఇప్పుడు పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అప్పుడు, ఇప్పుడూ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాదు.. ఏలూరులో వైసీపీ కార్యాలయాన్ని కూల్చివేసినట్లు నాని తెలిపారు. కార్యాలయ స్థలం లీజు ముగిసిందని.. దాంతో స్థలాన్ని యజమానికి అప్పగించామన్నారు. స్థల యజమాని అనుమతితోనే కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించామని చెప్పారు. ఆ తరువాతే పార్టీ కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లను కూల్చివేశామని ఆళ్ల నాని చెప్పుకొచ్చారు.




# చారిటీ పై రాజకీయ కుట్ర

**మన సాక్షి గొంతుక డెస్క్**



నా చారిటీని కొంతమంది రాజకీయ నాయకులు కుట్రతో రద్దు చేయించారని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ అన్నారు. సంగారెడ్డి కలెక్టర్ ని కే ఏ పాల్ కలిసారు. సదాశివపేటలో కబ్జాకు గురైన తన చారిటీ భూములపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ లో చేరిన, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు లో కేసు వేస్తా అన్నారు. రేవంత్ రెడ్డి విదేశాల నుంచి ఖాళీ చేతులతో తిరిగి వచ్చారని కీలక వ్యాఖ్యలు చేశారు. నేను సీఎం రేవంత్ రెడ్డి కలిసి నెలకోసారి విదేశాలకు వెళ్లి పెట్టుబడులు తెద్దామని చెప్పానని అన్నారు. రేవంత్ రెడ్డి చుట్టూ ఉన్నవాళ్లు నాతో మాటాడొద్దు అని చెబుతున్నారని అన్నారు.రేవంత్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటే బెస్ట్ సీఎం లేకపోతే వరెస్ట్ సీఎం అన్నారు. అక్టోబర్ 2న సమ్మిట్ పెట్టాలి లేకపోతే ఏదో ఓ బటన్ నొక్కి అందరి సంగతి తెలుస్తా అన్నారు. సదాశివపేటలో 1200 ఎకరాల్లో సొంతంగా చారిటీ పెట్టి.. 53 వేల మందికి ఉచితంగా అన్నం పెట్టానని అన్నారు. నా చారిటీని కొంతమంది రాజకీయ నాయకులు కుట్రతో రద్దు చేయించారన్నారు. ఇప్పుడు చారిటీలో 50 ఎకరాల భూములను గుంజుకోవడానికి నా మనుషులపై దాడులు చేసి బెదిరిస్తున్నారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డితో పాటు ఏడుగురిని పైకి పంపినట్టే నా భూమిని కబ్జా చేస్తున్న వారిని పైకి పంపుతా అన్నారు. నీ చుట్టూ ఉన్నవాళ్లు రాష్ట్రం అభివృద్ధి కాకుండా కుట్ర చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవుని సేవను ఆపడానికి కుట్ర చేసినోడు ఎవ్వడు కూడా మిగలడని తెలిపారు.

# మహిళా కమిషన్ ఎదుట విచారణ హాజరవుతా

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఈనెల 24న తెలంగాణ మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరవుతానని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లో రాష్ట్రంలో మహిళలపై జరిగిన అన్ని ఘటనల వివరాలు కమిషన్కు తెలియజేస్తానని చెప్పారు. తెలంగాణ భవన్ లో నేడు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాత కూడా నోటీసులు ఇచ్చారన్నారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, మహిళా ఎమ్మెల్యేలను సీఎం, కాంగ్రెస్ నేతలు అన్న మాటలను కూడా మహిళా కమిషన్ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు కేటీఆర్ చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకున్న తెలంగాణ మహిళా కమిషన్ శుక్రవారం ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు వ్యక్తిగతంగా కమిషన్ ముందు హాజరుకావాలని ఆయనకు సూచించింది. ఈ మేరకు కమిషన్ 'ఎక్స్' ద్వారా వెల్లడించింది.

# రాజీనామా చేసేంత తప్పు చెయ్యలే

**మన సాక్షి గొంతుక డెస్క్**



మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా)కుంభకోణం కర్ణాటకలో ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఈ కేసులో విచారణ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను విచారించేందు రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అనుమతి మంజూరు చేశారు. దీంతో సీఎంకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.అయితే ఈ పరిణామంపై తాజాగా సిద్ధరామయ్య స్పందించారు. తాను ఏ తప్పు చేయలేదని అన్నారు. తనపై విచారణకు ఆమోదిస్తూ గవర్నర్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ వ్యతిరేకమని, చట్టానికి విరుద్ధమని మండిపడ్డారు. ఈ మేరకు శనివారం సీఎం మాట్లాడుతూ.. గవర్నర్ చర్యను కోర్టులో ప్రశ్నిస్తానని, తాను రాజీనామా చేసేంత తప్పు ఏం చేయలేదని పేర్కొన్నారు.మొత్తం కేబినెట్, పార్టీ హైకమాండ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్సభ రాజ్యసభ ఎంపీలు నా వెంట ఉన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి బీజేపీ, జేడీ(ఎస్) చేస్తున్న కుట్ర ఇది' అని విమర్శించారు.మరోవైపు ఈ వ్యవహారంపై చర్చించేందుకు సీఎం సిద్ధరామయ్య అధ్యక్షతన నేటి సాయంత్రం కర్నాటక కేబినెట్ అత్యవసర సమావేశమవుతోంది. ఇదిలా ఉండగా గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ కర్నాటక హైకోర్టును ఆశ్రయించే ఆలోచనలో సీఎం సిద్ధరామయ్య ఉన్నారు.

## చిన్నమంగళారాం వీరన్నపేట్ రోడ్డు మరమ్మతులు పూర్తి చేయించిన మాజీ ఎ యం సి డైరెక్టర్ అవిశపేట్ ఆంజనేయులు గౌడ్



మనసాక్షి గొంతుక /మొయినాబాద్ రూరల్

మొయినాబాద్ మండలం లోని చిన్నమంగళారం నుండి వీరన్నపేట్ వెళ్లే రోడ్డు మార్గం మొత్తం గుంతల మయం గా మారిపోయింది చినుకు పడితే చాలు గుంతలు నిండి ఈ దారిలో వచ్చి పోయే వారికీ తీవ్ర ఇబ్బందులను ఎదురుకుంటున్నారు గ్రామస్తులు అత్యవసరం గా వెళ్లలేని పరిస్థితి ఎదురువుతున్నాయి ఈ విషయం చిన్నమంగళారం గ్రామస్తులు గ్రామ యువ నాయకులు మాజీ ఎ.యం.సి డైరెక్టర్ ఆవిశిపేట ఆంజనేయులు గౌడ్ దృష్టికి రాగానే వెంటనే స్పందించి ఈ దారి వెంట ఉన్న గుంతలు లేకుండా మరమ్మతులు చేయించడం జరిగింది, ఈ మరమ్మతులకు అయ్యే ఖర్చు ఆంజనేయులు గౌడ్ తన సొంత ఖర్చు తో వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు యువకులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొనడం జరిగింది.

మండలంలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థి అజయ్ కుమార్ కృత్రిమ కాలు ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ ఒక లక్ష యాభై వేల రూపాయల ఎల్వోసి అందజేశారు.గానుగు పహాడ్ గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుర్రం సిద్దిరాములు కుటుంబానికి 5 వేల రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయం అందించారు.

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:



## ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో
# వెస్ట్ బెంగాల్ సీఎం దిష్టిబొమ్మ ధగ్ధం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కోల్కతాలోని ఆర్జే కేర్ మెడికల్ కళాశాలలో డాక్టర్ మౌమీత అనే మహిళపై జరిగినటువంటి హత్యాచారాన్ని ఖండిస్తూ వెస్ట్ బెంగాల్ సీఎం మమత బెనర్జీ దిష్టిబొమ్మ దహనం చేశారు.తదనంతరం జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ వెస్ట్ బెంగాల్ లోని సీఎం ఒక మహిళ ఉండి కూడా ఆ రాష్ట్రంలో అమ్మాయిలకు మహిళలకు ఎలాంటి రక్షణ లేకుంటే ఇంకా సీఎం కు విలువ ఏం ఉందన్నారు.వెంటనే ఆ సీఎం రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని అన్నారు.మౌమీత అనే అమ్మాయి అత్యాచారంపై నిందితులు తెలిసి కూడా వారిని శిక్షించడానికి ఎందుకు ఆ యొక్క రాష్ట్ర ప్రభుత్వం వెనకాడుతుంది అని అన్నారుఇప్పటికైనా ఆ యొక్క నిందితులను శిక్షించి మామితకు న్యాయం చేయాలని అన్నారు.లేనియెడల ఆ సంఘటనపై న్యాయం జరిగే వరకు కూడా ఏబీవీపీ నుండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్,నితీష్,వంశీ,జిల్లా టెక్నికల్ సేల్ కన్వీనర్ హర్షవర్ధన్,పట్టణ కార్యదర్శి మూలక రాకేష్,గన్నవరం మహేందర్,వీరేందర్,అరవింద్,గణేష్,నరేష్,ఉదయ్,రంజిత్ తదితరులు



# కోల్ కతా మెడికోపై జరిగిన అత్యాచారం,హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

### లైంగిక దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్ గా తీసుకోవాలి
### స్పెషల్ ట్రాక్ కోర్టుల ద్వారా శిక్షలను కఠినతరం చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలి
### జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ ప్రధాన కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి/వరంగల్:



పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్ కతా నగరంలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం, హత్యపై అసేతు హిమాచలం దిగ్భ్రాంతికి గురైందని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు.వరంగల్ నగరంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ దేశంలో బాలికలపై,మహిళలపై రోజురోజుకు లైంగిక దాడులు పెరుగుతున్నాయని వీటిని కట్టడి చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆయన అన్నారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా శిక్షలను వేగవంతం చేసి నిందితులను తక్షణమే శిక్షించాలని అభిప్రాయపడ్డారు.స్త్రీలను దేవతలుగా భావించే ఈ దేశంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలపై శిక్షలు అమలు చేయడంలో ప్రభుత్వాలు జాప్యం చేయడం తగదని అన్నారు.ముక్తి ధర్మాన్ని నిర్వర్తించాల్సిన ఉన్నతాధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు.వీటిపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మృతురాలికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ గోరపూడి భాస్కరరావు,వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవి కిరణ్,హనుమకొండ జిల్లా ఇన్చార్జి ఉచత శ్రీకాంత్,గ్రేటర్ వరంగల్ నాయకులు ఏకాంబరం చిరంజీవి,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్, కోమల శ్రీనివాస్,హనుకొండ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పల్లెబోయిన మహేష్, నాయకులు ఓదెల రవికుమార్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలిని చంపడం సభ్య సమాజం తలదించుకోవాలి

### వైద్యురాలి మృతికి నిరసనగా వైద్య సేవలు నిలిపివేసిన వెంకటసాయి హాస్పత్రి వైద్యులు

### వైద్యులు చెరుకు దీపాంజలి శ్రీనివాస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి చేర్యాల,

సిద్దిపేట జిల్లాచేర్యాల

వెస్ట్ బెంగాల్‌లో ట్రైనీ వైద్యురాలిని అత్యాచారం చేసి అత్యంత క్రూరంగా హింసించి హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు, వైద్యులు చెరుకు దీపాంజలి -శ్రీనివాస్ పేర్కొన్నారు.

ఈ మేరకు శనివారం వైద్య విద్యార్థిని మృతికి నిరసనగా చేర్యాల లోని తమ వెంకటసాయి హాస్పత్రిలో ఒపి, ఇతర వైద్య సేవలను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి చంపడం సభ్య సమాజం తలదించుకునేలా చేసిందన్నారు. డాక్టర్ హత్యని నార్మల్ సంఘటనలా ట్రీట్ చేస్తున్నారని మండిపడ్డారు. దర్యాప్తుని చూస్తుంటే బాదేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో ఎంతో మంది వైద్యులు చనిపోయారని అవేదన వ్యక్తం చేశారు. తల్లికి కూతురి మొఖం కూడా చూపించలేని పరిస్థితి లేదని వాపోయారు. వైద్యురాలిని చంపిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలను సమాజం ఉపేక్షించకూడదని చెప్పారు. అక్కడ సాక్ష్యాలని కొందరు దుండుగులు తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. ప్రొటెస్ట్ చేసేవారిపై దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులని వెంటనే కఠినంగా శిక్షించాలని దీపాంజలి -శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నిందితులకు శిక్ష పడే వరకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.




# రైతులకు నీరు అందించాలి.

### మాజీ సర్పంచ్ కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి.

మనసాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ నేత, కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తక్షణం కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి జనగామ జిల్లాలో నిర్మించిన అన్ని రిజర్వాయర్లకు చెరువులకునీరు అందించాలని, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులకు ఎంతో మేలు జరిగిందని, వాటికి తోడు ఎప్పటికప్పుడు గోదావరి జలాలతో చెరువులు కుంటలు నింపిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ఇప్పుడు మాత్రం ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మరిచి, ఎక్కడ నీరందించిన పరిస్థితి లేదు అని, వర్షాలు పడకపోవడంతో, రైతు కంట కన్నీరు కారుస్తుందని, లక్షలు వేచించి పెట్టుబడి పెట్టి నాటు వేసిన రైతులకు, నిరాశ మిగిలిందని అన్నారు, ఇప్పటికైనా బచ్చన్నపేట మండలంలోని అన్ని చెరువులకు నీరు అందించి రైతులను నాదుకోవాలని డిమాండ్ చేశారు,



మాజీ సర్పంచ్ కొప్పరపు శ్రీనివాస్ రెడ్డి

### రైతు ఇజ్జగిరి భాస్కర్ మాట్లాడుతూ,

ఇలాంటి వర్షపావ పరిస్థితిలు ఈ 10 సంవత్సరాలలో ఎప్పుడు చూడలేదని, తక్షణం ఎండిపోతున్న పొలాలకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని అలాగే పాడి రైతులకు పాల బిల్లు కూడా అందడం లేదు అన్నారు,



రైతు నల్ల రాజిరెడ్డి

### నల్ల రాజిరెడ్డి రైతు మాట్లాడుతూ

బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే రైతులకు మేలు జరిగిందని పొలాలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం రైతుల మీద కక్ష కట్టినట్టుగానే ఉంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో రైతులు ఇజ్జగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కొన్ని నెలలుగా రైతులకు పాల బిల్లులు అందడం లేదు.

# వైద్యురాలిని చంపిన వారిని ఎన్ కౌంటర్ చేయండి

## లిమ్స్ హాస్పిటల్ ఎండీ రాంరాజ్

### శంషాబాద్ లో నిరసన సెగ..
### లిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఆందోళన
### శంషాబాద్ పట్టణంలో వైద్యుల భారీ ర్యాలీ, ధర్నా

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**




కోల్‌కతాలో ఘటనలో జూనియర్ వైద్యురాలిని అత్యంత వాసవికంగా చంపిన నరరూప హంతకులను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఎన్ కౌంటర్ చేయాలని వైద్య యంత్రాంగం డిమాండ్ చేస్తుంది. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీలో లిమ్స్ హాస్పిటల్,ప్రైవేటు వైద్యులు తదితర సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో కోల్ కతా ఘటనకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. లిమ్స్ హాస్పిటల్ ఎండీ రాంరాజ్ వైద్యుల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ.. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదించారు. మరోవైపు వైద్యుల పిలుపుకు . వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలనీ కోరారు. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారనీ గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవనీ తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపిస్తుందని నిందితులను దిశా తరహా ఎన్ కౌంటర్ జరపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారనీ మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయనీ కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై లిమ్స్ వైద్యులు నిరసన భారీ స్థాయిలో వ్యక్తం చేశారు..కార్యక్రమంలో పాల్గొన్నవారుడాక్టర్ నిషేత్ రెడ్డి,డాక్టర్ గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ సంతోష్,డాక్టర్ అనిల్,డాక్టర్ శ్వేతా,డాక్టర్ రష్మిత,డాక్టర్ స్మిత్ర, తదితరులు పాల్గొన్నారు.






# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఆగస్టు17 మన సాక్షి గొంతుక**

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్,మండల ప్రధాన అంబటి రాజయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కతాలో గల ఆర్ జి కార్ వైద్యశాలలో జూనియర్ వైద్యురాలు పైన జరిగిన అత్యాచార హత్య ఘటనను సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆత్మకూరు మండలం తరుపున చనిపోయిన జూనియర్ డాక్టర్ కి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు,నిందితులు ఎంతటి వారైనా ప్రభుత్వం వారిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు, వైద్యులకు రక్షణ లేకపోతే ప్రజల ప్రాణాలను ఎట్లా కాపాడాలని అన్నారు,ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న జూనియర్ వైద్యురాలిపై కామాంధులు అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేయడం సభ్య సమాజం సిగ్గుపడాల్సిన విషయమన్నారు,సమస్య ఏ రాష్ట్రం అయిన అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు,కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులకు వేసే శిక్ష ఇలాంటి పనులు చేసే వారికి గుణపాఠం వచ్చేలా శిక్ష వేయాలని కోరారు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి పిలుపుతో వారికి సంపూర్ణ మద్దతు ఇస్తూ నిందితులకు శిక్ష పడేదాక కలిసే పోరాటం చేస్తామని అన్నారు,భవిష్యత్తు లో వైద్యుల జోలికి రాకుండా కొత్త చట్టాలు తేవాలని కేంద్రాన్ని కోరారు,





# మోత్కూర్ నుండి రాయగిరి వరకు అన్ని డిపోల బస్సులు ఆపాలి



ఆగస్టు 17 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (యం) మండల పరిధిలోగల రహీంఖాన్ పేట,కూరెల్ల స్టేజీల వద్ద అన్ని డిపోల బస్సులను ఆపాలని ఆలేరు నియోజకవర్గం శాసనసభ సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి సిపిఐ ఆత్మకూరు మండల సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. రహీం ఖాన్ పేట కూడలి వద్ద దాదాపు పది గ్రామాల ప్రజలు రహీం ఖాన్ పేట,తుక్కాపురం, పోతిరెడ్డిపల్లి, పుల్లాయిగూడెం,ఖప్రాయపల్లి,టీ రేపాక,మోదుగుబావిగూడెం, రాఘవాపురం మొదలైన గ్రామాల నుండి ప్రజలు వచ్చి స్టేజి వద్ద బస్ ఎక్కాలి కావున బస్సు ఆపకపోవడం వల్ల సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసిన ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అదేవిధంగా ఈ ప్రాంత రైతాంగానికి బునాదిగాని కాలువను సత్వరమే పూర్తి చేసి సాగునీటిని అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆత్మకూరు మండలం సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం,మండల కార్యవర్గ సభ్యులు జల్ది రాములు,మరుపాక అంజయ్య,కల్వల నరసయ్య ,ఎండి నయీం తదితరులు పాల్గొన్నారు,

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, 374వ,, జయంతి ఉత్సవ సభ

### బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జయంతి ఉత్సవ సభలో పాల్గొని జయప్రదం చేద్దాం
### నారా కుమార్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా సోషల్ మీడియా స్టేట్ అకౌంట్ కో కన్వీనర్,వికారాబాద్ జిల్లా కో ఇన్చార్జ్




బహుజన విప్లవ వీరుడు,స్వయం పరిపాలకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవ%శీ% 18-08-2024 ఆదివారం రోజున ఉదయం 10:30 గంటలకు లోని బిజెపి రాష్ట్ర కార్యాలయం, నాంపల్లి హైదరాబాద్లో నిర్వహించడం జరుగును.కావున తెలంగాణ రాష్ట్రంలోని బహుజన నాయకులు, గౌడ బంధువులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంకు హాజరై విజయవంతం చేయాగలరని మనవి.

మీ..... సారా కుమార్ గౌడ్, బిజెపి ఓబీసీ మోర్చా సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్, మరియు,వికారాబాద్ జిల్లా కో ఇన్చార్జ్